



# వార్త మిర్రర్
తెలుగు దినపత్రిక

శనివారం,
అక్టోబర్ 18, 2025

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-

## నేడు బీసీ జేఏసీ రాష్ట్ర బంద్

మద్దతు ప్రకటించిన అన్ని రాజకీయ పార్టీలు

బంద్‌లో పాల్గొననున్న కుల సంఘాలు, ప్రజాసంఘాలు



హైదరాబాద్: బీసీ రిజర్వేషన్ల సాధనలో భాగంగా శనివారం తెలంగాణ బీసీ జేఏసీ తలపెట్టిన రాష్ట్రబంద్‌కు అన్ని రాజకీయపార్టీలు మద్దతు ప్రకటించాయి. రాష్ట్ర బంద్‌లో పాల్గొని విజయవంతం చేయాలంటూ పార్టీలు... వారి నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని హామీ ఇవ్వడం, ఆ దిశగా అసెంబ్లీలో చట్టాలు చేసి కేంద్రానికి పంపడం... మరోవైపు ఆర్డినెన్స్ జారీ చేసినా, గవర్నర్ ఆమోదించకపోవడం...చివరకు బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి పెంచుతూ ఉత్తర్వులు జారీ చేయగా... వాటిపై హైకోర్టు స్టే ఇవ్వడంతో బీసీ వర్గాల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమైంది. బీసీలకు కేవలం స్థానిక సంస్థల్లోనే కాకుండా విద్య, ఉద్యోగాలు, రాజకీయ రిజర్వేషన్లు కావాలనే డిమాండ్ పెరిగింది. ఈ మేరకు రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల కోసం ఉద్యమిస్తున్న బీసీ సంఘాలన్నీ ఏకతాటిపైకి వచ్చాయి. ఈనెల 12న బీసీ జేఏసీ ఏర్పాటైంది. ప్రజాజీవనాన్ని స్తంభింపజేసి బీసీల డిమాండ్‌ను కేంద్ర ప్రభుత్వానికి తెలియజేసేందుకే రాష్ట్రబంద్ నిర్వహిస్తున్నట్టు జేఏసీ చైర్మన్ ఆర్.కృష్ణయ్య, వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్‌గౌడ్ స్పష్టం చేశారు. ఈ బంద్‌కు అన్ని వర్గాల మద్దతును కోరారు. బీసీ జేఏసీ నిర్ణయం మేరకు ఈనెల 18వ తేదీన రాష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చిన వెంటనే ప్రధాన రాజకీయ పార్టీలు ఏకగ్రీవంగా మద్దతు ప్రకటించాయి. తాజాగా అధికార కాంగ్రెస్ పార్టీ సైతం మద్దతు ప్రకటించడంతోపాటు రాష్ట్ర బంద్‌లో పార్టీకి చెందిన ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలను పాల్గొనాలని టీపీసీసీ చీఫ్ బి.మహేశ్‌కుమార్ గౌడ్ ఆదేశించారు. మరోవైపు ప్రధాన ప్రతిపక్ష పార్టీలు బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు సైతం క్షేత్రస్థాయిలోని నాయకత్వానికి బంద్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చాయి. రాజకీయ పార్టీలతో పాటు రాష్ట్రంలోని ప్రజాసంఘాలన్నీ బంద్‌లో స్వచ్ఛందంగా పాల్గొనాలని నిర్ణయించాయి. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు తర్వాత రాష్ట్రంలో జరుగుతున్న బంద్‌కు అన్ని పక్షాల మద్దతు లభించడం ఇదే తొలిసారి.



## కార్పొరేట్ చదివింపులు

ప్రభుత్వ విద్యాసంస్థల అభివృద్ధికి దాతలు, కార్పొరేట్ల తోడ్పాటు తీసుకోవాలి

విద్యాశాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

మౌలిక వసతుల కల్పనలో ఇదే సరైన మార్గమని వెల్లడి

విదేశాల్లోని మెరుగైన విధానాలను అనుసరించాలని సూచన

'ఔటర్' పరిధిలో సౌకర్యాలు లేని స్కూళ్లన్నీ ప్రభుత్వ స్థలాల్లోకి మార్చాలని ఆదేశం

నర్సరీ నుంచి నాలుగో తరగతి వరకు పైలట్ ప్రాజెక్టుగా కొత్త స్కూళ్ల నిర్మాణం

హైదరాబాద్: రాష్ట్రంలో పేదలకు మెరుగైన విద్య అందించాలన్న లక్ష్యంతో ప్రజాప్రభుత్వం పనిచేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రభుత్వ విద్యాసంస్థలు విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు వీలుగా సరికొత్త మార్గాలను అన్వేషించాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల పనితీరు మెరుగుపడాలని.. కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా వాటిని తీర్చిదిద్దాలని సూచించారు. ఇందులో భాగంగా స్కూళ్ల అభివృద్ధికి నిధులిచ్చే దాతలు, పూర్వ విద్యార్థుల తోడ్పాటు తీసుకోవాలని కోరారు. మౌలిక వసతుల కల్పనలో ఇది సరైన మార్గమని పేర్కొన్నారు. శుక్రవారం జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో విద్యాశాఖపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా

(మిగతా 2వ పేజీలో)

## మావోయిస్టు విప్లవ చరిత్రలో అతిపెద్ద లొంగుబాటు

పోలీసుల ఎదుట లొంగిపోయిన మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు ఆశన్న తదితరులు

ఛత్తీస్‌గఢ్‌లో ఆశన్నతో సహా 210 మంది మావోయిస్టుల లొంగుబాటు

వారిలో 111 మంది మహిళలు..

బస్తర్ జిల్లాలోని జగ్‌దల్‌పూర్‌లో పోలీసుల సమక్షంలో కార్యక్రమం



భద్రాద్రి కొత్తగూడెం: దేశ సాయుధ విప్లవ చరిత్రలోకెల్లా మావోయిస్టుల అతిపెద్ద లొంగుబాటు ఛత్తీస్‌గఢ్‌లో నమోదైంది. మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు తక్కళ్లపల్లి వాసుదేవరావు అలియాస్ ఆశన్న సహా 210 మంది మావోయిస్టులు శుక్రవారం లాంఛనంగా పోలీసుల ఎదుట లొంగిపోయారు. వారిలో 111 మంది మహిళలు, 99 మంది పురుషులు ఉన్నారు. వారందరిపై కలిపి రూ. 9.18 కోట్ల రివార్డు ఉంది. హోదా పరంగా చూస్తే లొంగిపోయిన మావోయిస్టుల్లో ఒక కేంద్ర కమిటీ సభ్యుడు, నలుగురు దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యులు, ఒక రీజనల్ కమిటీ సభ్యుడు, 21 మంది డివిజనల్ కమిటీ సభ్యులు, 61 మంది ఏరియా కమిటీ సభ్యులు, 22 మంది పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ సభ్యులతోపాటు 98 మంది పార్టీ సభ్యులు తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా 19 ఏకే%-%47లు, 17 ఎస్ఎల్ఆర్‌లు, 23 ఇన్సాస్ రైఫిళ్లు, ఒక ఇన్సాస్ లైట్ మెషీన్ గన్, 36 (.303 రకం) రైఫిళ్లు, 11 బ్యారెల్ గ్రెనేడ్ లాంచర్లు, నాలుగు కార్బైన్లు తదితర ఆయుధాలను అప్పగించారు. బస్తర్ జిల్లా కేంద్రమైన జగ్‌దల్‌పూర్‌లోని పోలీస్ లైన్‌లో ఉన్నతాధికారుల సమక్షంలో 'పున మార్గ్'పేరిట ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణుదేవ్‌సాయి, హోంమంత్రి విజయ్‌శర్మ వర్చువల్‌గా పాల్గొన్నారు. ఆయుధాలు అప్పగించి లొంగిపోయిన మావోయిస్టులకు స్థానికంగా ఉన్న మాంజీ చాల్కీ తెగకు చెందిన నాయకులు గులాబీ పూలు అందించి జనజీవన స్రవంతిలోకి ఆహ్వానించారు. ఆ తర్వాత వారికి దేశ రాజ్యాంగ ప్రతులు అందచేశారు. ఈ సందర్భంగా సీఎం విష్ణుదేవ్ సాయి మాట్లాడుతూ సాయుధ పోరాటాలకు

## స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారు? ::: హైకోర్టు



## 'రాష్ట్ర క్యాబినెట్ దండుపాళ్యం ముఠా మాదిరి తయారైంది' ::: మాజీ మంత్రి హరీష్ రావు





## ఆ రోజు ఎంతో దూరంలో లేదు ::: ప్రధాని మోదీ

దేశంలో మావోయిస్టు ఉగ్రవాదం ం తుది దశలో ఉందన్న ప్రధాని మోదీ

మావోయిజం నుంచి దేశానికి విముక్తి కల్పిస్తా.. ఇది నా గ్యారెంటీ అన్న ప్రధాని

గత 72 గంటల్లో ఏకంగా 303 మంది నక్సలైట్ల లొంగుబాటు

ఒకప్పుడు 125 జిల్లాల్లో ఉంటే.. ఇప్పుడు 11 జిల్లాలకే పరిమితం

గత కాంగ్రెస్ ప్రభుత్వాలపై మోదీ విమర్శలు


## హైదరాబాద్‌లోని పలు ఫారెక్స్ సంస్థల్లో ఈడీ తనిఖీలు

ఆర్బీఐ లైసెన్స్ లేకుండా సంస్థలను నిర్వహిస్తున్నారని ఫిర్యాదులు

ప్రిజమ్, గరుడ, విక్టరీ, విమల్‌నాథ్ ఫారెక్స్ సంస్థల్లో సోదాలు

పలు సంస్థలు అక్రమంగా డబ్బు మార్పిడి వ్యాపారాన్ని సాగిస్తున్నట్లు దర్యాప్తులో వెల్లడి





## ప్రజల్లోకి కవిత..

అక్టోబర్ 25 నుంచి రాష్ట్రవ్యాప్తంగా 'జాగృతి జనయాత్ర'

ప్రజా సమస్యలే ప్రధాన అజెండాగా రాష్ట్రవ్యాప్త పర్యటన

ఆరు హామీల అమలు, బీసీ రిజర్వేషన్ల పెంపుపై ప్రధానంగా దృష్టి

నిరుద్యోగులు, రైతులు, మహిళల

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక.. వచ్చే నెల 11న ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలకు సెలవు

నియోజకవర్గంలోని కార్యాలయాలు, పాఠశాలలకు సెలవు ప్రకటించిన ప్రభుత్వం

ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి

కొనసాగుతున్న నామినేషన్ల ప్రక్రియ




## హైదరాబాద్ టు శ్రీశైలం నాన్‌స్టాప్

147 కి.మీ. గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మాణం

రావిర్యాల నుంచి ఆమన్‌గల్ రోడ్డు దీనితో అనుసంధానం

ఫ్యూచర్ సిటీలో భాగంగా 42 కి.మీ. రోడ్డు నిర్మించనున్న ప్రభుత్వం






## శంకర్‌పల్లి రేవతి హై స్కూల్ లో దీపావళి సంబరాలు

శంకర్‌పల్లి: అక్టోబర్ 17: వార్త మిర్రర్:

శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని రేవతి హైస్కూల్ లో శుక్రవారం దీపావళి, ఎల్లో కలర్ డే సంబరాలు కరెస్పాండెంట్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి, ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్పుకున్నారు. పాఠశాలను విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. బాణసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులు దీపావళి పండుగ ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ పావని, ప్రిన్సిపల్ విజయ్ శేఖర్, ఇన్చార్జ్ అర్చన, ఉన్నారు.



## నూతన వధూవరులకు కల్యాణ కానుక

## అభినదనియం:::::ఎమ్మెల్యే బాలునాయక్

దేవరకొండ అక్టోబర్ 17 వార్త మిర్రర్ :దేవరకొండ మండలం మైనంపల్లి గ్రామంలో గత 6 సంవత్సరాలుగా ఆడపిల్ల వివాహ సమయంలో మైనంపల్లి మాజీ ఎంపీటీసీ కొర్ర గౌతమీ-రాంసింగ్ నాయక్ తన సొంతంగా 2016/రూపాయలను రామన్న కల్యాణ కానుకను అందించటం అభినదనియం అని దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు శుక్రవారం మైనంపల్లి బీచ్యతాండకు చెందిన దీప్ల నాయక్-నీల ల కుమార్తె మౌనిక వివాహం సుద్దబాయ్ తండాకు చెందిన చిరంజీవి తో జరిగిన వివాహానికి హాజరై కానుకను అందించారు .వీరి పదవి కాలం అయిపోయిన కూడా కానుక ను అందిస్తున్నందుకు ఎమ్మెల్యే మరియ గ్రామస్థులు పలువురు అభినందిస్తున్నారు ఈసమావేశంలో స్థానిక ఉప సర్పంచ్ వెంకట్ పీసీసీ నేత జలా నర్సింహారెడ్డి. మాజీ మార్కెట్ చైర్మన్ వెంకటయ్య గౌడ్ మాజీ ఎంపీటీసీ సీత్య నాయక్ కుమార్. మల్లారెడ్డి తదితరులు ఉన్నారు.

### జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న రవీందర్ యాదవ్....

**భారాస అభ్యర్థి మాగంటి సునీతా గోపినాథ్ తరుపున ప్రచారం.....**

**ఉప ఎన్నికలో భారాస బంపర్ మెజార్టీతో విజయం ఖాయం....**

**రవీందర్ యాదవ్....**



శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో శేరిలింగంపల్లి యువ నాయకులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత రవీందర్ యాదవ్ విస్తృత ఎన్నిక ప్రచారం చేశారు. తన అనుచరులతో కలిసి ప్రచారం నిర్వహించారు. శుక్రవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో భారాస అభ్యర్థి మాగంటి సునీతా గోపినాథ్ తరుపున ఎన్నికల ప్రచారంలో ఆమెతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాగంటి సునీతను శాలువాతో సత్కరించారు. అనంతరం అభ్యర్థితో కలిసి పార్టీ ప్రచారంలో పాల్గొన్నారు. రవీందర్ యాదవ్ తో పాటు పార్టీ ముఖ్యనేతలు స్థానిక ప్రజలను కలిసి ఓటు అభ్యర్థించారు. కేసీఆర్ పాలనలో అందిన సంక్షేమ కార్యక్రమాలను గుర్తు చేస్తూ ఓటర్లను ఆకట్టుకున్నారు. భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నాడు మున్సిపల్ మంత్రిగా హైదరాబాద్ ను అభివృద్ధి చేసి ప్రపంచ నగరాల సరసన నిలబెట్టారని కొనియాడారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భారాస ఘన విజయం సాధించబోతుందని, దాన్ని ఆపడం ఏ పార్టీ, ఏ నాయకుడి తరం కాదని రవీందర్ యాదవ్ స్పష్టం చేశారు.



## పత్తి పంటను పరిశీలించిన

## జిల్లా వ్యవసాయ శాఖ అధికారి

దేవరకొండ అక్టోబర్ 17 వార్త మిర్రర్:: దేవరకొండ మండలంలోని పత్తి చేలను శుక్రవారం వ్యవసాయ అధికారులతో జిల్లా వ్యవసాయ అధికారి పాల్వాయి శ్రవణ్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పత్తి రైతు తాము పండించిన పత్తి పంటను కాపాస్ కిసాన్ ఆఫ్ ద్వారా నమోదు చేసుకొని తామే స్వయంగా సిసిఐ కు అమ్ముకొని మద్దతు ధర పొందాలని సూచించారు. రైతులు కాపాస్ కిసాన్ ఆప్ ను ఎలా డౌన్లోడ్ చేసుకోవాలో స్వయంగా రైతులకు వివరించారు. ప్రతి రైతు తమ మొబైల్ నెంబర్ను సరిచూసుకోవాలని సరియైన మొబైల్ నెంబర్ లేకపోతే వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి సరి అయిన మొబైల్ నెంబర్ను నమోదు చేసుకోవాలని సూచించారు. తర్వాత స్థానిక ఏ డి ఏ కార్యాలయంలో పత్రిక విలేకరులకు కూడా కాపాస్ కిసాన్ యాప్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఓ రవికుమార్ ఏఈఓ, అభిలాష్, బాలాజీ ,ఈమరియు తదితరులు పాల్గొన్నారు.

## ఓయూలో వరల్డ్ హ్యూమన్ రైట్స్

## కౌన్సిల్ తెలంగాణ స్టేట్ డైరెక్టర్ కనుసాలి హరి కిరణ్ కు ఘన సన్మానం

సికింద్రాబాద్, వార్త మిర్రర్ అక్టోబర్ 17....మాన్యవార్ కాన్షిరాం 19వ మహా పరినిర్వాణ దినోత్సవాన్ని పురస్కరించుకొని బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీలో "ది మోడరన్ చెంచా ఏజ్ పై సత్యశోధన" అనే అంశంపై సెమినార్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తెలంగాణ స్టేట్ డైరెక్టర్ కనుసాలి హరి కిరణ్ ను విద్యార్థులు ఘనంగా సన్మానించారు. విద్యార్థులతో మాట్లాడుతూ హరి కిరణ్ మానవ హక్కుల పరిరక్షణలో యువత పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. సమాజంలో సామాజిక న్యాయం, సమానత్వం నెలకొల్పే దిశగా ప్రతి విద్యార్థి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఇటీవల స్విట్జర్లాండ్‌లోని జెనీవాలో ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యాలయంలో జరిగిన 'ఇంటర్నేషనల్ పేట్రియాటిక్ ప్యాక్ట్ ఇనిషియేటివ్ యొక్క ప్రపంచ శాంతిపై ప్రభావం' అనే సదస్సులో భారతదేశం తరపున వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ప్రతినిధుల బృందం పాల్గొన్నది. ఇందులో జాతీయ ఛైర్మన్ డా. రవూరి బాలరాజు, జాతీయ డైరెక్టర్ నితిన్ చక్రవర్తి, ప్రదీప్తి బండేకర్ మరియు తెలంగాణ స్టేట్ డైరెక్టర్ కనుసాలి హరి కిరణ్ పాల్గొని అంతర్జాతీయ వేదికపై భారత ప్రతినిధులుగా గౌరవప్రదంగా నిలిచారు.జెనీవా పర్యటన అనంతరం తిరిగి హైదరాబాద్ చేరుకున్న హరి కిరణ్ ను విద్యార్థులు ఘన సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో డీబీఎస్ఏ రాష్ట్ర కోఆర్డినేటర్ జంగిలి దర్శన్, బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్




ఇండియా నేషనల్ కోఆర్డినేటర్ కరుణాకర్ బహుజన్, పీహెచ్.డీ పరిశోధక విద్యార్థులు, వివిధ విద్యార్థి సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రైతు సమావేశంలో పాల్గొన్న డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

**ప్రొఫెసర్ జయశంకర్ యూనివర్సిటీ విద్యార్థులకు సహకరించిన**

**- డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఘన సన్మానం**

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధ

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రొఫెసర్ జయశంకర్ యూనివర్సిటీ విద్యార్థుల వ్యవసాయ సన్నాహక సమావేశంలో పాల్గొన్న బిఆర్ఎస్ జిల్లా నాయకులు, ఆర్ ఎస్ కె ఫౌండేషన్ అధినేత డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ పాల్గొనడం జరిగింది, ఈ సమావేశంలో వర్షాకాలం పంట నమోదు కార్యక్రమము, వ్యవసాయానికి సంబంధించిన రైతులు విత్తనాలు ఏ విధంగా వేసుకోవాలి, ఆ పంట దిగుబడి ఏ విధంగా వస్తది అని రైతులకు తెలియపరచడం జయశంకర్ ప్రొఫెసర్ యూనివర్సిటీ అగ్రికల్చర్ సంబంధించిన వాళ్ళు మన గ్రామంలో ప్రతి సంవత్సరం జయశంకర్ యూనివర్సిటీ విద్యార్థులతో రైతులకు అవగాహన కల్పిస్తూ! ప్రతి గ్రామంలో వ్యవసాయ సౌకర్యాలు. రైతుల లబ్ధి పొందడానికి కృషి చేస్తారు. రైతుల నాణ్యత, దిగుబడి హాలో విషయాలపై రైతులకు అవగాహన కల్పిస్తారు ఈ సందర్భంగా తాజ్పూర్ గ్రామ ప్రొఫెసర్ జయశంకర్ యూనివర్సిటీ విద్యార్థులకు అనునిత్యం వారికి కావలసిన సహాయ సహకారాలు



అందిస్తున్న తాజ్ పూర్ ముద్దుబిడ్డ, ఆర్.ఎస్.కె ఫౌండేషన్ అధినేత, బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ను కలెక్టర్ కార్యాలయంలో అధికారులు, యూనివర్సిటీ విద్యార్థులు ఘనంగా సన్మానించారు

## పోలీస్ అమరవీరుల స్మారక దినోత్సవం సందర్భంగా

## ట్రాఫిక్ విధులు మరియు ట్రాఫిక్ పోలీసులు ఉపయోగించే పరికరాల పె అవగాహన కార్యక్రమం




సికింద్రాబాద్, వార్త మిర్రర్ అక్టోబర్ 17.....అక్టోబర్ 21వ తేదీ పోలీస్ అమరవీరుల స్మారక దినోత్సవం సందర్భంగా, పోలీసు విధుల్లో ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ బేగంపేట్ ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం నిర్వహించి%శీ%ది.ఈ కార్యక్రమం హైదరాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ వి సి సజ్జనార్, ఐపీఎస్ మరియు ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ జోయెల్ డేవిస్, ఐపీఎస్ మరియు రాహుల్ హెగ్డే ఐపిఎస్ సూచన మేరకు నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ట్రాఫిక్ అడ్మిన్ ఏసీపీ శ్రీ జి. లక్ష్మణ్ ముఖ్య అతిథిగా హాజరై, విద్యార్థులకు మార్గదర్శకంగా ప్రసంగించారు.కార్యక్రమాన్ని టి టి ఐ ఇన్‌స్పెక్టర్ నాగుల అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించబడినది.ఏసీపీ జి. లక్ష్మణ్




మాట్లాడుతూ ంవిద్యార్థులు చిన్న వయస్సు నుంచే ట్రాఫిక్ నియమ నిబంధనల పట్ల అవగాహన కలిగి ఉండడం ఎంతో అవసరమని, బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలంటే రోడ్డు భద్రతపై శ్రద్ధ చూపాలని సూచించారు.ఆయన ట్రాఫిక్ పోలీసుల విధులు, పనితీరును వివరించి, ట్రాఫిక్ పోలీసులు విధుల్లో ఉపయోగించే పరికరాలు ం మొబైల్ వెహికిల్స్, టాప్స్, కెమెరాలు, బ్రీత్ అనలైజర్ యంత్రాలు, బారికేటింగ్ విధానం, స్పీడ్ లేజర్ గన్స్ , కోన్స్, బొలార్డ్స్, వంటి పరికరాల వినియోగాన్ని ప్రదర్శించారు.తదుపరి, విద్యార్థులకు మైనర్ డ్రైవింగ్, రాంగ్ సైడ్ డ్రైవింగ్, సిగ్నల్ ఉల్లంఘన, డ్రంక్ అండ్ డ్రైవ్, హెల్మెట్ యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో నార్త్ జోన్ ఏసీపీ జి. శంకర్ రాజు, బేగంపేట్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ నవీన్ కుమార్, ఎస్ఐలు శివరాజ్ ,అశోక్ రెడ్డి , సెంట్ జాన్స్ హై స్కూల్ ప్రిన్సిపల్ పవన్ , ఉద్భవ్ స్కూల్, కస్తూర్బా స్కూల్, డాన్ బర్డ్స్ మోడల్ స్కూల్ నుండి ఉపాధ్యాయులు, విద్యార్థులు, మరియు టి టి ఐ సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, నగర ప్రజల భద్రత కోసం ఎల్లప్పుడూ అహర్నిశలు సేవలు అందిస్తున్న పోలీస్ శాఖ పాత్రను గౌరవించాలని, రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు.

## 42% శాతం రిజర్వేషన్ల

## సాధన కోసం బీసీ సమాజం జాగృతం కావాలి.

**తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సాగర పిలుపు**

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి



బీసీ రిజర్వేషన్లకు అడ్డుపడుతున్న వాళ్ళ భరతం పట్టకపోతే భవిష్యత్తులో మన పిల్లల జీవితాలు మారవు అన్నారు. ఇప్పుడు తప్పితే మల్ల ఎప్పుడు మన బతుకులు మారవు అందుకే ప్రతి బీసీ కదలాలి బయటకు రావాలి అన్నారు. బీసీ సమాజం పిడికిలి బిగించిన రోజు అక్టోబర్ 18 చరిత్రలో నిలిచిపోయే రోజుగా కావాలి అని తెలిపారు. మన బతుకులు మారాలంటే ఇక బీసీ జాతి మొత్తం రోడ్ ఎక్కాల్సిందే అని సగరులకు పిలుపునిచ్చారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో పాటు విద్య, ఉద్యోగాల్లో 42% రిజర్వేషన్లు అమలు అయ్యే వరకు పోరాటం చేయాల్సిందే అని తెలిపారు బంద్ లో పాల్గొనని బీ.సీ లు జాతి ద్రోహులుగా మిగిలిపోతారు. సహకరించని వారిని కూడా గుర్తుంచుకోవాలని తెలిపారు. 42 శాతం రిజర్వేషన్లు ఎవ్వరిని అడుక్కోవాల్సిన అవసరం లేదని అది మన కు రాజ్యాంగం కల్పించిన హక్కు అని తెలిపారు. 18 న బంద్ ను విజయవంతం చేయాలని సమస్త బీసీ సమాజానికి విజ్ఞప్తి చేస్తూ సగర సంఘం నాయకులు రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమంలో పాల్గొనాలని భాగ్యస్వాములు కావాలని పిలుపునిచ్చారు

## రాత్రిపూట రైలులో ప్రయాణిస్తున్నారా.. ఈ

## విషయాలు తెలుసుకోకపోతే చిక్కుల్లో పడతారు..


మీరు రాత్రిపూట రైలులో ప్రయాణిస్తున్నారా..? అయితే ఈ విషయాలు తప్పక తెలుసుకోవాలి. లేకపోతే మీరు చిక్కుల్లో పడే అవకాశాలు ఉన్నాయి. ఈ కొత్త రైల్వే రూల్స్ ఏంటి? అలాగే మీ లగేజీ, డాక్యుమెంట్లు భద్రంగా ఉండాలంటే ఎలాంటి లాక్‌లు ఉపయోగించాలి అనే విషయాలను తెలుసుకోవడం చాలా ముఖ్యం. ప్రతిరోజూ లక్షలాది మంది ప్రయాణికులు రైల్వే ప్రయాణం చేస్తుంటారు. ప్రయాణికులకు సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించడానికి, రైల్లు ఎప్పటికప్పుడు మార్పులు, కొత్త కొత్త సౌకర్యాలను అందుబాటులోకి తెస్తుంది. ముఖ్యంగా రాత్రిపూట ప్రయాణాలకు ప్రశాంతమైన నిద్రను అందించేలా రైల్వే నిబంధనలను కఠినతరం చేసింది. మీరు రాత్రిపూట రైలులో ప్రయాణిస్తుంటే, పాటించాల్సిన ముఖ్యమైన నియమాలు.. అలాగే మీ వస్తువులను సురక్షితంగా ఉంచుకోవడానికి కొన్ని భద్రతా చిట్కాలు ఇక్కడ తెలుసుకుందాం.రాత్రి ప్రయాణాలకు రైల్వే నియమాలుప్రయాణికుల నిద్రకు భంగం కలగకుండా ఉండటానికి రాత్రి 10 గంటల తర్వాత ఈ నియమాలు కచ్చితంగా పాటించాల్సి ఉంటుంది.సౌండ్ నిషేధం: స్పీకర్లలో బిగ్గరగా మ్యూజిక్ ప్లే చేయడం పూర్తిగా నిషేధించబడింది. రాత్రిపూట పాటలు వినాలనుకుంటే ప్రయాణీకులు తప్పనిసరిగా ఇయర్‌ఫోన్‌లను ఉపయోగించాలి.ఫోన్ మాట్లాడడం: మీ సీటులో, కంపార్ట్‌మెంట్‌లో లేదా కోచ్‌లో బిగ్గరగా ఫోన్‌లో మాట్లాడటం కుదరదు.లైట్ల నియంత్రణ: రాత్రి 10 గంటల తర్వాత ప్రధాన లైట్లు వేయకూడదు. అయితే ప్రయాణీకులు తమ బెర్త్‌ల దగ్గర ఉండే నైట్ లైట్లు లేదా రీడింగ్ లైట్లను ఉపయోగించుకోవచ్చు. రాత్రిపూట ఈ నియమాలను పాటించని ప్రయాణీకులపై అధికారులు జరిమానాతో సహా తగిన చర్యలు తీసుకునే అధికారం ఉంది.భద్రత కోసం ముఖ్యమైన చిట్కాలురాత్రి ప్రయాణాలలో మీ వస్తువులను సురక్షితంగా ఉంచుకోవడానికి ఈ జాగ్రత్తలు పాటించండి లాక్ బ్యాగులు: మీ వస్తువులను సురక్షితంగా ఉంచడానికి లాక్ చేయగల లేదా జిప్‌లు ఉన్న బ్యాగులను ఉపయోగించండి. వాటిని మీ బెర్త్ కింద చైన్‌తో కట్టడం ఉత్తమం. ముఖ్యమైన డాక్యుమెంట్లు: మీరు ఇంటర్వ్యూ లేదా ముఖ్యమైన పని కోసం వెళుతుంటే.. మీ డాక్యుమెంట్, నగదు వంటి విలువైన వస్తువులను మీ దగ్గరే ఉంచుకోండి. వాటిని లగేజీలో ఉంచవద్దు.

# 18 న బిసిల తెలంగాణ బందును జయప్రదం చేయండి

### మునుగోడు నియోజవర్గ అధ్యక్షులు వీరమళ్ళకార్తీక్ గౌడ్



సంస్థాన్ నారాయణపూర్ అక్టోబర్ 17( వార్త మిర్రర్):తెలంగాణ రాష్ట్ర బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో, బీసీ యువజన సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు వీరమల్ల కార్తీక్ గౌడ్ సమన్వయంతో, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం అక్టోబర్ 18, 2025న జరగబోయేతెలంగాణ బంద్" కు మద్దతుగా నారాయణపూర్ మండలంలోని రాఘవేంద్ర ఫంక్షన్ హాల్‌లో సన్నాహక సమావేశం నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు బొల్లెపల్లి లక్ష్మణ్ అధ్యక్షత వహించారు. సమావేశంలో వివిధ బీసీ సంఘాల ప్రతినిధులు, వ్యాపార సంఘాల నాయకులు, కుల సంఘాల అధ్యక్షులు, మరియు పలు రాజకీయ పార్టీ నాయకులు పాల్గొని, బంద్‌కు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు.సమావేశంలో నాయకులు మాట్లాడుతూ బీసీలకు హక్కైన 42 శాతం రిజర్వేషన్లు సాధించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా బీసీ సమాజం ఐక్యంగా కృషి చేయాలి. ఈ ఉద్యమం బీసీల న్యాయ హక్కుల సాధన కోసం ప్రారంభమైన సామూహిక ప్రయత్నం" అని పేర్కొన్నారు.బీసీ జేఏసీ ప్రతినిధులు తెలిపారు ఈ కార్యక్రమం ఎటువంటి రాజకీయ వ్యతిరేకతతో సంబంధం లేని ప్రజా హక్కుల ఉద్యమం. అన్ని వర్గాలు, అన్ని కులాలు, అన్ని రాజకీయ శక్తులు బీసీల హక్కుల సాధనలో భాగస్వాములు కావాలి" అని పిలుపునిచ్చారు. అక్టోబర్ 18న జరిగే తెలంగాణ బంద్‌ను శాంతియుతంగా, ప్రజాస్వామ్య పద్ధతిలో విజయవంతం చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బచ్చనగొని గాలయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి, కుమ్మరి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు అంజన్న సర్పంచుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు సుర్వి యాదయ్య గౌడ్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు దేవేందర్ యాదవ్, బిసి సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి వెంకటేష్ కాటేపల్లి, బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు దూసరి వెంకటేష్,టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తెలంగాణ బిక్షం, గౌడ సంఘం అధ్యక్షులు బద్దం యాదయ్య, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు రత్తుపల్లి యాదయ్య ,సొసైటీ అధ్యక్షులు వీరమల్ల యాదయ్య , గీత పనివారి సంఘం జిల్లా సెక్రెటరీ పందుల యాదగిరి ,పద్మశాలి సంఘం అధ్యక్షులు సురపల్లి జనార్ధన్, నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు సికిలమెట్ల ప్రభాకర్, పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు విడం సాయికుమార్ ,బీసీ సంక్షేమ సంఘం నాయకులు బైకాని నరేందర్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు దొంతగొని అమరేందర్ ,తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మండల సుబ్బారావు, రజక సహకార సంఘం జిల్లా కార్యదర్శి రాచకొండ రమేష్ , కుమ్మరి సంఘం కో చైర్మన్ సైదులు, బీసీ సంక్షేమ మహిళా సంఘం అధ్యక్షురాలు చెరక సత్తమ్మ,బీసీ సంక్షేమ సంఘం మండల ఉపాధ్యక్షుడు ఉప్పరగొని రాజు, ఏఐవైఎఫ్ మండల కో కన్వీనర్ శనిగల నరేష్, బీసీ సంక్షేమ సంఘం నాయకులు శ్రీను వెలిజాల, బిసి యువజన సంఘం నియోజకవర్గ నాయకుడు శ్రీకాంత్ సుర్వి, బిక్షపతి, నాగరాజు యాదవ్,నవీన్ , యశ్వంత్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు



# హమీద్ వివాహ వేడుకలో పాల్గొన్న టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి మహ్మద్ రజాక్

ప్రత్యేక ప్రతినిధి( వార్త మిర్రర్) సెప్టెంబర్ 17:

మునుగోడు నియోజకవర్గం మర్రిగూడ మండలం ఖుదబక్షపల్లి గ్రామానికి చెందిన మునుగోడు నియోజక మైనారిటీ నాయకులు మహ్మద్ జావిద్ సోదరుడు నేత్ర వైద్యులు మహ్మద్ హమీద్ వివాహ వేడుక హైదారాబాద్ లోని ఎస్ కే ప్యాలెస్ లో ఘనంగా జరిగింది.ఈ వేడుకకు ముఖ్య అతిథిగా టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి మహ్మద్ రజాక్ హాజరై వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్,కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ జిల్లా నాయకులు మహ్మద్ కాలేక్,మునుగోడు నియోజకవర్గం మైనారిటీ నాయకులు మహ్మద్ జమీల్,మహ్మద్ ఉస్మాన్,మహ్మద్ ఖదీర్,ఇబ్రాహీం,సాజిద్, మాజీద్,తదితరులు పాల్గొన్నారు.

# 18న బీసీ జేఏసీ బంద్ కు సంపూర్ణ మద్దతు భూక్య సంతోష్ నాయక్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధియాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో లంబాడి హక్కుల పోరాట సమితి మరియు గిరిజన విద్యార్థి సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య సంతోష్ నాయక్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42శాతం రిజర్వేషన్ల సాధనకై 18న బీసీల జే ఏ సీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న బీసీల బంద్ కార్యక్రమానికి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ దక్కేల అందరూ ఐక్యతతో ముందుకు రావాలని సామాజిక న్యాయం జరగాలంటే అన్ని వర్గాల ప్రజలు విద్యాపరంగా సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా సమాన వాటను కలిగి ఉండడాన్ని సమాన న్యాయమంటారు కానీ ఎన్నో ఏళ్ల నుంచి సమాజంలో అత్యధిక సంఖ్యలో ఉన్న బీసీలకు మాత్రం సంపూర్ణమైన వాటా దక్కడం లేదు కాబట్టి ఈ దేశంలో ఈ రాష్ట్రంలో సభండ వర్గ ప్రజలు ప్రభుత్వంలో గాని ఉద్య ఉద్యోగాల్లో గాని భాగస్వామ్యమైనప్పుడే అది సంపూర్ణమైన అభివృద్ధిగా పరిమించబడుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మెగావత్ సేకర నాయక్ గిరిజన విద్యార్థి సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అరుణ్ నాయక్ బొమ్మలరామారావు లంబాడి హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులు ఇస్లావత్ కృష్ణ నాయక్ తుర్కపల్లి మండల అధ్యక్షులు రమేష్ నాయక్ బొమ్మలరామారం గిరిజన విద్యార్థి సంఘం అధ్యక్షులు దేవేందర్ నాయక్ ఉపాధ్యక్షులు భాస్కర్ నాయక్ కార్యదర్శి పాల్గొన్నారు



# రోడ్డు ప్రమాద బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం

### - బిజెపి నాయకులు పూలగుర్ల కృష్ణారెడ్డి

కల్వకుర్తి, అక్టోబర్ 17 (వార్త మిర్రర్ ప్రతినిధి:-కల్వకుర్తి మండలంలోని కుర్మిద్ద గ్రామానికి చెందిన రోడ్డు ప్రమాద బాధితులకు బీజేపీ నాయకుడు పులగుర్ల కృష్ణారెడ్డి ఆర్థిక సాయం అందించారు.ప్రస్తుతం చికిత్సలో ఉన్న పరకాల సాయిలును పరామర్శించిన కృష్ణారెడ్డి, అతనికి రూ. 5,000, అదే విధంగా ఇటీవల మృతి చెందిన లాలుకోట కృష్ణయ్య గౌడ్ కుటుంబాన్నికి రూ" 5,000 నగదు సహాయం చేశారు.ఇంతకు ముందు జరిగిన మరొక రోడ్డు ప్రమాదంలో గాయపడిన కాలే నరసింహకు రూ"3,000 ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో సైదులు గౌడ్, సాయిలు, కాలే రాఘవేందర్, కాలే శ్రీను, పులగుర్ల గోవర్ధన్ రెడ్డి, నెంట పర్వతాలు బాలరాజ్ గౌడ్, పడకల్ కృష్ణ, కొప్పు సురేష్, వర్కాల ఆంజనేయులు, ఉప్పు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు ఆర్ ఎస్ కె ఫౌండేషన్ ఆర్థిక చేయూత

### మృతుల కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందించిన డాక్టర్ ర్యాకల శ్రీనివాస్







యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామానికి చెందిన గంజి శ్రీశైలం, వరిగంటి లక్ష్మీ నరసయ్య, నిరుపేద ముస్లిం మైనార్టీ మహిళ ఎండి యాకూబ్ జి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా మృతుల కుటుంబాలను పరామర్శించి. వారికి ఆర్థిక సహాయం అందజేసిన బిఆర్ఎస్ జిల్లా నాయకులు, ఆర్ ఎస్ కె ఫౌండేషన్ అధినేత డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఈ ఆర్థిక సహాయం అందజేసిన కార్యక్రమంలో గ్రామ పెద్దలు మైనార్టీ నాయకులు ఆర్ ఎస్ కె ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

కల్వకుర్తి,అక్టోబర్ 17 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి మండలం జీడిపల్లి గ్రామానికి చెందిన వ్యక్తికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు ను శుక్రవారం జీడిపల్లి కాంగ్రెస్ నాయకులు అందజేయడం జరిగింది. అనారోగ్యం బారిన పడిన పేదలకు వైద్య ఖర్చుల కు సీఎం రిలీఫ్ ఫండ్ ఒక వరమనీ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు అన్నారు. జీడిపల్లి గ్రామంలో ముత్తువన్న రాఘవేందర్ కు 60 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ చేశారుఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కె%శీ%చ ఆంజనేయులు,మాజీ వార్డు సభ్యులు కుంబర్తి రామకృష్ణ,రాములు,వెంకటేష్ గౌడ్,రమేష్ గౌడ్,శ్రీశైలం,శ్రీధర్ ఆచారి,పరశురాములు,జగదీశ్వర్,శివ,భాస్కర్,జంగయ్య గౌడ్,చిన్న నారా యణ గౌడ్, బాలరాజ్ గౌడ్,విగ్నేష్ ,గొర్ల వెంకటయ్య,దండు సత్యమయ్య,ప్రవీణ్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనాలో గురుకులాలు అస్తవ్యస్తం

### బిఆర్ఎస్ నేతలు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, ఉప్పల వెంకటేష్ విమర్శ





కల్వకుర్తి, అక్టోబర్ 17 (వార్త మిర్రర్ ప్రతినిధి): ప్రజా ప్రభుత్వం అంటూ చెప్పుకుంటున్న కాంగ్రెస్ సర్కార్, దేశ భవిష్యత్తుకు పునాది అయిన విద్యార్థులను పూర్తిగా మరిచిపోయిందని బిఆర్ఎస్ నేతలు విమర్శించారు. తెలంగాణలో గురుకుల విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదంటూ, మాజీ మిషన్ భగీరథ చైర్మన్ ఉప్పల వెంకటేష్, మాజీ ఐపీఎస్ ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ కల్వకుర్తి పట్టణంలోని ఆశ్రమ పాఠశాలను సందర్శించారు.విద్యార్థులతో మాట్లాడిన నేతలు, పాఠశాలలో కనీస సౌకర్యాలూ లేకపోవడం, వంట వర్కర్లు సమ్మెలో ఉండటంతో భోజన సమస్యలు తలెత్తడం వంటి అంశాలపై ఆవేదన వ్యక్తం చేశారు. అక్కడే కుక్క చనిపోయి రెండు రోజులవుతున్నా ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం విద్యా వ్యవస్థ పై ప్రభుత్వ ఆసక్తిని చూపుతోందని వారు అన్నారు.చట్టం ప్రకారం 370 మంది విద్యార్థులకు కనీసం 15 మంది వర్కర్లు అవసరమయ్యే సమయంలో, కేవలం 7 మంది మాత్రమే విధుల్లో ఉండటం తీవ్రంగా తప్పుబట్టారు. విద్యార్థులకు అత్యవసర కిట్లు లేవని, ఆరోగ్య పరిరక్షణకు అవసరమైన సదుపాయాలు లేకపోవడం వల్ల వారికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు."చేతగాని కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల విద్యా వ్యవస్థ పూర్తిగా భ్రష్టుపట్టింది. స్థానిక ఎమ్మెల్యే విద్యావేత్త అయినా ఒకసారి కూడా విద్యా సంస్థను సందర్శించకపోవడం దారుణం. ఇప్పటికైనా అధికారులు స్పందించి విద్యార్థులకు తక్షణం సరైన వసతులు కల్పించాలి" అని డిమాండ్ చేశారు.



# నేడు బీసీ బందుకు భరోసాగా కల్వకుర్తి టైలర్ల సంఘం

### - బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలే లక్ష్యం..అధ్యక్షుడు ఎస్.కె వహీద్

కల్వకుర్తి, అక్టోబర్ 17 వార్త మిర్రర్ ప్రతినిధి:- తెలంగాణలో బీసీ బందు నేపథ్యంలో కల్వకుర్తి టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్.కె వహీద్ తమ సంఘం నుంచి సంపూర్ణ మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ:"బీసీలకు సమాన హక్కులు కల్పించాలన్న సంకల్పంతో బీసీ బందు ఉద్యమం ముందుకు సాగుతోంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుకై శనివారం బీసీ జేఏసీ తలపెట్టిన తెలంగాణ బీసీ బందు కు టైలర్ వృత్తిలో పనిచేస్తున్న బీసీలతో పాటు ఇతర వర్గాలు పూర్తి మద్దతు ప్రకటిస్తున్నట్టు టైలర్ అసోసియేషన్ అధ్యక్షులు వహీదు టైలర్ సంఘాల నుండి బందుకు పిలుపునిచ్చారు.

# శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో కుంకుమ పూజలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 17

జగిత్యాల పట్టణ చింతకుంట లోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి అధ్వర్యంలో తేదీ: 17.10.2025, ఆశ్వీయుజ మాసం, శుక్ల పక్షం, శుక్రవారం ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని, మాతలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన, లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం చేశారు. పారాయణం అనంతరం మాతలు అమ్మ వారికి ఓడి బియ్యం సమర్పించారు. కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వార ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రం ఆలయ పూజారి ఆశీర్వచనములతో సత్కరించి బహుకరించడం జరిగినది. ఈ కార్యక్రమము నందు దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వడ్లగట్ట రాజన్న, వోడ్నాల శ్రీనివాస్, మహిళా సమితి సభ్యులు వొడ్నాల లత, వడ్లగట్ట స్వాతి, భారతాల గీత, సంధ్య, అన్నపూర్ణ, భాగ్య, వాణి, రమాదేవి, చంద్రకళ, త్రివేణి, సునీత, అర్చన, గంగమ్మ, అర్చకులు నరేష్, తదితరులు పాల్గొన్నారు.





# బీసీ బంద్ ను విజయవంతం చేయండి

కల్వకుర్తి అక్టోబర్ 17 వార్త మిర్రర్ ప్రతినిధి:- తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు కోసం 18 న తెలంగాణ బంద్ విజయవంతం చేయాలని కల్వకుర్తి పట్టణంలోని యూటీఎఫ్ భవన్ నందు బీసీ సబ్ ప్లాన్ నాయకులు పాయిల్ల గోపాల్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథుల ంగా మాజీ శాసన సభ సభ్యులు గుర్క జయపాల్ యాదవ్ మరియు కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ పాల్గొన్నారు సమావేశంలో వారు మాట్లాడుతూ బీసీ లము అంత ఐక్యమతంగా ఉంటేనే మన హక్కులు మనం సాధించుకుంటాం అని అన్నారు రేపు జరగబోయే బీసీ బందు కార్యక్రమానికి కల్వకుర్తి పట్టణంలోని మొదటగా వర్తక, వాణిజ్య కార్యకలాపాలు నిర్వహిస్తున్న కిరాణా దుకాణాలు,హోటళ్ళు, సినిమా హాళ్లు, చిరు వ్యాపారులు ,ప్రభుత్వ కార్యాలయాలు , పెట్రోల్ బంకులు మూసివేయాలని అన్నారు అందరూ స్వచ్ఛందంగా బంద్ లో పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు మేకల రాజేందర్, సదానందం గౌడ్ , ఏపీ. మల్లయ్య , ఆంజనేయులు, వెంకటయ్య గౌడ్, రుక్కుల్ గౌడ్ , కృష్ణ గౌడ్, బాబీ దేవ్, శ్రీనివాసులు, ఎముక జంగయ్య,పలు పార్టీల బీసీ నాయకులు జేఏసీ నాయకులు కుల సంఘాల నాయకులు పలువురు పాల్గొన్నారు.



# స్వయం కృషి..యువతకు శ్రీ రామరక్ష

## - కడ్తాల్ మాజీ జడ్పిటిసి దశరథ్ నాయక్

కల్వకుర్తి అక్టోబర్ 17 వార్త మిర్రర్ ప్రతినిధి:హ-యువతకు స్వయం కృషి శ్రీ రామరక్ష అని కడ్తాల్ మాజీ జెడ్పిటిసి, రాధాకృష్ణ ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. యువత స్వయంకృషితో ఎదిగినప్పుడే దేశంలో అభివృద్ధిలో పయనిస్తుందని తెలిపారు. శుక్రవారం కడ్తాల్ మండలం గనుగుమర్ల తండ గ్రామపంచాయతీకి చెందిన విస్లావత్ సురేష్ నూతనంగా ఏర్పాటు చేసిన టెంట్ హౌస్ ను రిబ్బెన కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వయంకృషితో టెంట్ హౌస్ వ్యాపారం ప్రారంభించిన సురేష్ దంపతులను శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తులసి రామ్ నాయక్ డైరెక్టర్ సేవ్య నాయక్ మాజీ ఎంపిటిసి ప్రియా రమేష్ నాయకులు పాండు నాయక్ శీను నాయక్ భీమన్ నాయక్ శంకర్ నాయక్ పాండు నాయక్ రాజు నాయక్ మదన్ లాల్ అర్జున్ సేవ్య సక్రు లక్ష్మణ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బందును ప్రతి ఒక్కరు పాటించాలి

## - బీజేపీ యువ నాయకులు బోల్గం దివాకర్ గౌడ్



కల్వకుర్తి అక్టోబర్ 17 వార్త మిర్రర్ ప్రతినిధి:- తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే తెలంగాణ బందులో పల్లె పట్నం బందు జరగాలని ఈ బందులో ఊరు వాడ కదలాలని బొల్గం దివాకర్ గౌడ్ అన్నారు.ప్రభుత్వ మరియు ప్రైవేటు విద్యాసంస్థలు వ్యాపార సంస్థలు పెట్రోల్ బంకులు సినిమా థియేటర్లు పూర్తిగా రవాణా వ్యవస్థ హాస్పిటల్స్ అంబులెన్సు తప్ప మిగతా అన్నిటిని మూసివేసి బీసీ రిజర్వేషన్ల ఉద్యమానికి సహకరించాలని వారు కోరారు.బీసీ రిజర్వేషన్లు సాధించడం ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు కాదని తెలంగాణ ఉద్యమ తరహాలో బీసీ ఉద్యమాన్ని గ్రామస్థాయి వరకు తీసుకెళ్లి బీసీల భవిష్యత్తుకు బాటలు వేసుకునేలా బీసీలంతా ఐక్యంగా ముందుకు సాగాలని వారు పిలుపునిచ్చారు.




# సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 17

జగిత్యాల జిల్లా రాయికల్ మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఏమార్పీఎస్ మండల అధ్యక్షుడు వేణుగోపాల్, మండల అధ్యక్షుడు దొబ్బల వేణుగోపాల్ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన ధర్నా చేపట్టారు. ఈకార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు దుమాల గంగారాం, సురుగు శ్రీనివాస్ హాజరై మాట్లాడారు. సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయిపై జరిగిన దాడి పాశవికమని, వెంటనే దాడి చేసిన నిందితుడిని అరెస్ట్ చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు వేణుగోపాల్ మాట్లాడుతూ.. దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్పందించి ఇలాంటి సంఘటనలు మరోసారి పునవృతం కాకుండా దాడి చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించి దేశ బహిష్కరణ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బెజ్జంకి సతీష్, బెక్కం వెంకటేష్, లింగంపెల్లి రాజేష్, పాలెపు బాలరాజు, నిగ రాజేష్, రేవ, మారంపెల్లి రంజిత్, అభి తదితరులు పాల్గొన్నారు.

# సాక్షి ఎడిటర్ పై ఏపీ ప్రభుత్వం అక్రమ కేసులు

## జర్నలిస్టు సంఘాల నిరసన

మిర్యాలగూడ , అక్టోబర్ 17:-

(వార్త మిర్రర్)సాక్షి దిన పత్రిక ఎడిటర్ ధనుంజయ్ రెడ్డిపై ఏపీ ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టడాన్ని నిరసిస్తూ శుక్రవారం మిర్యాలగూడ జర్నలిస్ట్ సంఘాల ఆధ్వర్యంలోమిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్, సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సాక్షి పత్రిక. ఎడిటర్ ధనుంజయరెడ్డిపై పెట్టిన అక్రమ కేసులుఎత్తివేయాలని. పత్రిక స్వేచ్ఛను కాపాడాలని. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలంటూ జర్నలిస్టులు నినాదాలు చేశారు.అనంతర%శీ% పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూరాజ్యాంగంలో నాలుగో స్తంభం గా పేర్కొంటూనే ఏపీ ప్రభుత్వం పత్రికా స్వేచ్ఛను హరించి వేస్తుందన్నారు.సాక్షి కార్యాలయానికి పోలీసులు నోటీసుల పేరిట ఉద్దేశపూర్వకంగానే ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఏపీ ప్రభుత్వం తక్షణమే ఎడిటర్ ధనుంజయ్ రెడ్డిపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేసి, పత్రిక స్వేచ్ఛను కాపాడాలి డిమాండ్ చేశారు. అదే విధంగా ఎపిలో సాక్షి టివి ప్రసరాలను కూడా అడ్డుకుంటుందన్నారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు వాడపల్లి రమేష్. ఎండిఅస్లాం. అయుబ్. రంగా



శ్రీనివాస్. ఖాజా నాజీముద్దీన్ నామిరెడ్డి నరేందర్రెడ్డి, సునీల్, జంగా లక్ష్మన్, కాతోజు నాగాచారి, రాచకొండ రమేష్, బాలాజీ రావు, కరుణాకర్, అశోక్, వేణుగోపాల్ రెడ్డి, వెంకన్న, రామకృష్ణ,పుప్పాల యాదగిరి, శేఖర్, వెంకటేశ్వర్లు, హరీష్, తవుఫిక్ రఫీ, ఉమర్ పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లపై బీజేపీ ద్వంద వైఖరి ఖండించండి

## రాజ్ భవన్ వద్ద సిపిఎం నాయకులపై లాటి చార్జి దుర్మార్గం

### 18న తెలంగాణ బంద్




నల్గొండ జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడంలో బిజెపి వ్యవహరిస్తున్న ద్వంద వైఖరిని ఖండించాలని రాజ్ భవన్ కు గవర్నర్ కు తెలుపడానికి వెళ్ళిన సిపిఎం నాయకులపై అక్రమంగా లాటిచార్జ్ నీ సిపిఎం ఖండిస్తున్నామని లిసిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి ,రాష్ట్ర కమిటి సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు సిపిఎం నల్లగొండ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో 42 శాతం బీసీ రిజర్వేషన్లకు మద్దతుగా, కేంద్ర బిజెపి ప్రభుత్వం అడ్డుకుం టున్న దానికి వ్యతిరేకంగా అక్టోబర్ 18 జరుగు తెలంగాణ బీసీ బంద్ జయప్రదం చేయాలని నల్గొండ పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లపై బిజెపి నాటకం ఆడుతుందని కేంద్రంలో అడ్డుకుంటూ రాష్ట్రంలో బందుకు మద్దతు అంటూ 2 నాలికల ధోరణి ప్రదర్శిస్తుందని విమర్శించారు. ఈ ద్వంద వైఖరి బిజెపి మానుకొని కేంద్రంలో బిల్లును ఆమోదించి తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అఖిలపక్షం నిర్వహించి కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి పెంచాలని అన్నారు. బిజెపి ఒకవైపు కేంద్రంలో బీసీ రిజర్వేషన్స్ బిల్లులు, ఆర్డినెన్స్ లు అడ్డుకుంటూ ఇంకోవైపు రాష్ట్రంలో ఈనెల 18న బీసీ జేఏసీ రాష్ట్ర బందుకు బిజెపి మద్దతు ఇస్తామని ప్రకటించడం సిగ్గుచేటు అని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్స్ అమలు చేసే పూర్తి బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం తీరుకు వ్యతిరేకంగా పోరాడితేనే ఈనెల 18న బీసీ జేఏసీ తలపెట్టిన రాష్ట్ర బందులో పాల్గొంటామని స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్లపై కేంద్ర ప్రభుత్వం తీరుకు నిరసనగా ఈరోజు ఈ నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్స్ అమలు కోసం కులగనణ చేసింది. అసెంబ్లీలో అన్ని రాజకీయ పార్టీల మద్దతు తో ఏకగ్రీవంగా బిల్లును ఆమోదించి బిల్లును కేంద్ర ప్రభుత్వానికి పంపించింది.అయినా ఆరు నెలలైనా ఆమోదించలేదు. రాష్ట్ర మంత్రివర్గం ఆర్డినెన్స్ ఆమోదించి గవర్నర్ కు పంపిస్తే దాన్ని కూడా కేంద్రానికి పంపారు.రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లకు సంబంధించి జీవో నెంబర్ 9 ని విడుదల చేసింది జీవో నెంబర్ 9 కి వ్యతిరేకంగా హైకోర్టుకు కొందరు వెళితే జీవో నెంబర్ 9 పై హైకోర్టు స్టే విధించింది.రాష్ట్ర



ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయిస్తే ఆ పిటీషన్ను సుప్రీంకోర్టు తీరస్కరించింది. కేంద్రంలో బిజెపి అధికారంలో ఉంది.బీసీ రిజర్వేషన్స్ అమలు పూర్తి బాధ్యత , బీసీ రిజర్వేషన్స్ పై రాజ్యాంగం 9వ షెడ్యూల్లో పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం చేర్చితే ఏ సమస్య ఉండదు. బీసీలు అర్థం చేసుకోవాలి బిజెపి ఏ లా అడ్డుకుంటుందో అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది.అన్ని రాజకీయ పార్టీలు బీసీ రిజర్వేషన్లకు మద్దతు అంటూనే అమలు చేయాల్సిన బాధ్యత అమలు చేయకుండా మేము మద్దతు అని బిజెపి అనడం సిగ్గుచేటు. రాష్ట్రంలో బిజెపికి ఎనిమిది మంది ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు, ఎనిమిది మంది ఎమ్మెల్యేలు, ముగ్గురు ఎమ్మెల్సీలు ఉన్నారని ఈ ప్రజా ప్రతినిధులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. అక్టోబర్ 18న జరిగే బీసీ జేఏసీ తెలంగాణ బందుకు కాంగ్రెస్ మద్దతు ఇచ్చింది. బిజెపి మద్దతు ఇచ్చింది. ఎవరికి వ్యతిరేకంగా ఎవరు పోరాడుతున్నారు.. అది అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది. రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షం ఏర్పాటు చేసి కేంద్ర ప్రభుత్వంపై పోరాటం చేయడానికి సిద్ధం కావాలని అన్నారు. అంతకుముందు పెదగడియారం సెంటర్లో గల మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ర్యాలీ ప్రారంభించారు. ఈ బైక్ ర్యాలీలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు హాశం, జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం గంజి మురళీధర్ పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య పట్టణ, మండల కమిటీ సభ్యులు తుమ్మల పద్మ కుంభం కృష్ణారెడ్డి అవుట రవీందర్ దండెంపల్లి సరోజ, కొండ వెంకన్న గుండాల నరేష్ గంజి నాగరాజు పోలే సత్యనారాయణ బొల్లు రవీంద్ర కుమార్ సలివోజు సైదాచారి సర్దార్ అలీ కత్తుల యాదయ్య సాగర్ల మల్లయ్య వెంబడి వెంకన్న మన్నె శంకర్ గడగోజు శ్రీనివాస చారి గంజి రాజేష్ నరసింహ రామకృష్ణారెడ్డి గిరి తెలకలపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సీజెఐ గవాయిపై దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేయాలని ఎమ్మార్పిఎస్ దీక్షలు

మిర్యాలగూడ , అక్టోబర్ 17:-( వార్త మిర్రర్) ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు భారత అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్.గవాయిపై దాడికి పాల్పడిన దుండగుడిని తక్షణమే శిక్షించాలని రాష్ట్రవ్యాప్తంగా తహసిల్దార్ కార్యాలయాల ఎంఆర్పిఎస్ చేపట్టిన నిరసన దీక్షలో భాగంగా శుక్రవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన దీక్ష చేపట్టారు. అక్టోబర్ 7న భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్.గవాయి బెంచ్ మీద లాయర్లు వాదనలు వింటున్న సమయంలో రాకేష్ కిషోర్ అనే వ్యక్తి షూ విసిరి దాడికి పాల్పడ్డాడన్నారు. అనాగరికంగా చేసిన దాడి ప్రజాస్వామిక స్ఫూర్తి రాజ్యాంగం మీద జరిగిన దాడిగానే పరిగణిస్తున్నాం, దాడి సమస్త భారతీయులను దిగ్భ్రాంతికి గురిచేసింది దళిత పీడిత వర్గాలను తీవ్ర మనోవేదనకు గురిచేసింది అందువల్ల దేశ ప్రజలందరూ దాడిని ఖండించారు దళితుడైన బిఆర్ గవాయి సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ కావడం కొన్ని ఆధిపత్య శక్తులు జీర్ణించుకోలేకపోతున్నాయి అందుకే దాడికి తెగబడ్డారన్నారు. దాడికి పాల్పడిన వ్యక్తి మీద తక్షణమే కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలని దాడి వెనుకాల ఉన్న శక్తులను గుర్తించి వారికి శిక్షలు పడేలా ఈ ఘటన మీద సమగ్ర దర్యాప్తు జరిపించాలనీ. అందుకోసం సుప్రీంకోర్టులో అనుభవం కలిగిన ప్రజాస్వామిక దృక్పథం కలిగిన రిటైర్డ్ జడ్జిలను దర్యాప్తు కోసం నియమించాలన్నారు. అలాగే ఇలాంటి ఘటనలు ఉన్నత న్యాయస్థానంలో పునరావృతం కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ దీక్షల అనంతరం మిర్యాలగూడ తహసిల్దార్ ఎస్.సురేష్ కుమార్ కు మెమోరండం అందజేశారు



.కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ జాతీయ కోర్ కమిటీ సభ్యులు దైదా సత్యం, పెరుమాళ్ళ కుమారి, బిజెపి రాష్ట్ర కార్యదర్శి ఎడ్ల రమేష్, ఎంఇఎఫ్ జిల్లా అధ్యక్షులు అహ్మద్ ఖాన్, విహెచ్పిఎస్ రాష్ట్ర నాయకులు. తరంగి శ్యామ్ దళిత మోక్ష నాయకులు దైద వెంకన్న, మాజీ కౌన్సిలర్ పోలేపాక సురేందర్, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా జాయింట్ సెక్రెటరీ. ఉబ్బపల్లి ఎల్లయ్య, సీనియర్ ఎంఆర్పిఎస్ నాయకులు. నూకపంగ మోహన్, ఎంఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి. ఉబ్బపల్లి రాజ్ కుమార్, యాయ్ ఎమ్మార్పిఎస్ మిర్యాలగూడ పట్టణ కన్వీనర్ ఎల్తూరి అఖిల్, కో కన్వీనర్ దైదశరత్ కుమార్, అంబేద్కర్ యువజన సంఘం సోషల్ మీడియా కన్వీనర్ ఉబ్బపల్లి శంకర్, అంబేద్కర్ యువజన సంఘం డివిజన్ కన్వీనర్. మంద శివ, బిజెవైఎం జిల్లా నాయకులు చిలుముల కొండలు, దైద శ్రీకాంత్, అవి రెండ్ల సందీప్ పాల్గొన్నారు

## గుండెపోటుతో ఆశా కార్యకర్త మృతి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి సిఐటియు నేత గౌతంరెడ్డి



మిర్యాలగూడ , అక్టోబర్ 17:-( వార్త మిర్రర్)గుండెపోటుతో మృతి చెందిన ఆశా కార్యకర్త అరుణ జ్యోతి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి కోరారు. శుక్రవారం అరుణ జ్యోతి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించి ఆయన మాట్లాడుతూ ఆశా కార్యకర్తలకు కనీస వేతనం అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆశ కార్యకర్తల కోసం ప్రభుత్వం ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని పలుమార్లు కోరినప్పటికీ ప్రభుత్వ పట్టించుకోవడం లేదన్నారు. దాని ఫలితంగా చనిపోతున్న ఆశా కార్యకర్తల కుటుంబాలు వీధిన పడుతున్నాయన్నారు. తక్షణమే ఆశ కార్యకర్త కుటుంబాన్ని ఆదుకోవాలన్నారు. ఆయన వెంట సిఐటియు నాయకులు బ్రహ్మాచారి, ఆశా కార్యకర్తలున్నారు.

## బీసీ బందును జయప్రదం చేయాలి సిపిఎం పట్టణ కార్యదర్శులు మల్లు, భావండ్ల

మిర్యాలగూడ , అక్టోబర్ 17:-( వార్త మిర్రర్) బీసీ రిజర్వేషన్ విషయంలో బిజెపి అవలంబిస్తున్న ద్వంద వైఖరినీ నిరసిస్తూ శనివారం తలపెట్టిన తెలంగాణ బందు ను జయప్రదం చేయాలని సిపిఎం ఒన్, టూ టౌన్ కార్యదర్శలు డాక్టర్ మల్లు గౌతంరెడ్డి బావాండ్ల పాండు కోరారు. శుక్రవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేసినప్పటికీ కేంద్ర ప్రభుత్వం కావాలని అడ్డుకుంటుందని ఆరోపించారు. అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేసి సర్వే చేసిన కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లు ఆమోదించకుండా కాలయాపన చేస్తుందని విమర్శించారు. దాని ఫలితంగా ప్రభుత్వం జారీ చేసిన జీవో రద్దయిందన్నారు. బిసి రిజర్వేషన్ అమలు విషయంలో తెలంగాణ బిజెపి ప్రజా ప్రతినిధులు బాధ్యతగా వహించి కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. లేనిపక్షంలో తమ పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బీసీ సంఘాల ఆధ్వర్యంలో తల పట్టిన తెలంగాణ బందుకు సిపిఎం పూర్తి మద్దతు ఇస్తుందని అందులో భాగంగా మిర్యాలగూడ పట్టణంలో విద్యా, వ్యాపార, వాణిజ్య, రవాణా రంగాలు మూసి వేసి బందుకు సహకరించాలన్నారు.



## మున్సిపల్ సిబ్బంది మరియు వాటర్ వర్క్స్ సి బ్బందికి చిరుకానుకలు అందజేసిన...

### ప్రముఖ సామాజికవేత్త గద్దె విజయ్ నేత...

హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి...

వనస్థలిపురం బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ లోని సచివాలయ నగర్ కాలనీ లో మున్సిపల్ కార్మికులకు మరియు వాటర్ వర్క్స్ కార్మికులకు ప్రముఖ సామాజికవేత్త బి.యన్.రెడ్డి నగర్ టిడిపి కాన్టెస్టెడ్ కార్పొరేటర్ గద్దె విజయ్ నేత కార్మికులకు దీపావళి పండగ ను పురస్కరించుకొని చిరుకానుకలు అందజేశారు. దాదాపు 80 మంది కార్మికులకు స్వీట్లు, టిఫిన్ బాక్సులు అందజేశారు. గత 18 సంవత్సరాలుగా ఎన్నో సామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తూ బి.ఎన్.రెడ్డి నగర ప్రజల మన్ననలు పొందిన నేతగా గద్దె విజయనేత పేరు సంపాదించుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా శ్రీశైల పద్మశాలి నిత్య అన్నదాన సత్రం బోర్డు మెంబర్ చిలువేరు కాశీనాథ్, సచివాలయ నగర్ అధ్యక్షులు సాంబశివరావు, సీనియర్ సిటిజన్ అధ్యక్షులు కుర్మారావు, బాల్రెడ్డి, కృష్ణ, శ్రీధర్, నాగేశ్వరరావు, ప్రముఖ సామాజికవేత్త శ్రీదేవి, తెలుగుదేశం పార్టీ నాయకులు గోవర్ధన్, వెంకటేశ్వర రావు, హజ్రత్ నాయుడు, భాగ్యలక్ష్మి, వెంకట్ జిమ్, రాజు, అశోక్, మల్లేష్, కిరణ్, మురళి తదితరులు పాల్గొన్నారు.



## గవర్నర్ నిరంకుశ వైఖరిని ఖండించాలి

### సిపిఎం ఆధ్వర్యంలో నిరసన

మిర్యాలగూడ , అక్టోబర్ 17:-( వార్త మిర్రర్)

42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు కోసం సిపిఎం ఆధ్వర్యంలో గవర్నర్ ను కలిసేందుకు సిపిఎం బృందం ముందుగానే అపార్ట్మెంట్ కోరినప్పటికీ అపార్ట్మెంట్ ఇచ్చి చివరి నిమిషంలో రద్దు చేసుకోగా దానిని నిరసిస్తూ రాజభవన్ ముందు ధర్నా చేస్తున్న సిపిఎం నాయకులను అక్రమ అరెస్ట్ చేయడం పట్ల ఖండిస్తూ శుక్రవారం మధ్యాహ్నం సిపిఎం ఆధ్వర్యంలో మిర్యాలగూడలోనీ అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రిజర్వేషన్ విషయంపై గవర్నర్కు మెమోరండం ఇచ్చేందుకు అపార్ట్మెంట్ కోరగా ఇవ్వకుండా గవర్నర్ నిరంకుశంగా వ్యవహరించారని ఆరోపించారు. శాంతియుతంగా రాజ్ భవన్ వద్ద ఆందోళన చేస్తున్న సిపిఎం నేతలను అక్రమంగా అరెస్ట్ చేయడం సరైనది కాదన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికి తమ సమస్యలు చెప్పుకునేందుకు గవర్నర్ అవకాశం ఇవ్వాలని కోరారు. ప్రజా సమస్యలను పట్టించుకోకుండా ఏకపక్షంగా వ్యవహరిస్తున్న గవర్నర్ తీరును ప్రజలు ఖండించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు రవి నాయక్, రాగిరెడ్డి మంగారెడ్డి, నాయకులు అరుణ, ఊర్మిళ, పిల్లుట్ల సైదులు, గాయం వీరారెడ్డి, కోట్ల శ్రీనివాస్ రెడ్డి, గోవింద్ రెడ్డి, సూర్యం, రామకృష్ణ, చౌగాని వెంకన్న, వెంకటయ్య, శ్రీనివాస్, ఉన్నం వెంకటేశ్వర్లు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.




## బీసీ బంద్ కు బిఆర్ఎస్ పార్టీ మద్దతు

మిర్యాలగూడ అక్టోబర్ 17:-( వార్త మిర్రర్) బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం బీసీ జేఏసీ సంఘాలు తలపెట్టిన తెలంగాణ రాష్ట్ర బందుకు పూర్తి మద్దతు ఇస్తామని మిర్యాలగూడ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు నిర్వహించిన విలేఖరుల సమావేశంలో నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు అన్నారు.ఈ నెల 18న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే తెలంగాణ బందులో పల్లె పట్నం బందు జరగాలని ఈ బందుకు ఊరు వాడ కదలాలని మిర్యాలగూడ నియోజకవర్గం బిఆర్ఎస్ బీసీ ముఖ్య నేతలు అన్నారు.బీసీ రిజర్వేషన్లు సాధించడం ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు కాదని తెలంగాణ ఉద్యమ తరహాలో బీసీ ఉద్యమాన్ని గ్రామస్థాయి వరకు తీసుకెళ్లి బీసీల భవిష్యత్తుకు బాటలు వేసుకునేలా బీసీలంతా ఐక్యంగా ముందుకు సాగాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు అన్నబిమోజు నాగార్జునచారి, మట్టపల్లి సైదులు, చిర్ర మల్లయ్య, బాల సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్ , ఎండి షోయబ్, కనకయ్య ,నాగయ్య, పిసికే ప్రసాద్ నాగేశ్వరరావు, రఫీ, నాగార్జున, సైదాచారి, ఈశ్వరచారి, నాగరాజు, సత్యనారాయణ, రవి, శీను, కొండారపు అంజన్ రాజు, చిరంజీవి, పందిరి వేణు, సాయన్న, దోనేటి సైదులు, జంజీరాల నాగరాజు, బీసీ నాయకులు పాల్గొన్నారు

### మల్లాపూర్ జూనియర్ కళాశాలకు కుడుక దేవారెడ్డి ప్రొజెక్టర్ అందజేత

### మల్లాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డిజిటల్ క్లాసులు



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 17మల్లాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆన్లైన్ క్లాసులు నిర్వహించడం కొరకు ప్రొజెక్టర్ లేనందున ఆన్లైన్ క్లాసులు నిర్వహించుటకు గాను మొబైల్ ఫోన్ ద్వారా అధ్యాపకులు డిజిటల్ క్లాసులు చూపించేవారు. గతంలో నమస్తే తెలంగాణ పేపర్లో వచ్చిన ఆర్టికల్ కు ప్రతిస్పందించి రాఘవపేట గ్రామానికి సంబంధించి కుడుక దేవా రెడ్డి 13 వేల రూపాయలు విలువగల ప్రొజెక్టర్ను ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బండి సత్యనారాయణ కు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా దేవారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థినీ విద్యార్థులు ఆన్లైన్లో డిజిటల్ పాఠాలు శ్రద్ధగా విని ఎంసెట్, నీట్ లలో మంచి ర్యాంకులు సాధించాలని, అదే నాకిచ్చే పెద్ద బహుమతి అని, ఇకముందు కళాశాలకు ఏ అవసరాలు వచ్చినా నేను ముందుంటానని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపకులు నంచర్ల రాజేష్ (రాష్ట్ర ఉపాధ్యక్షులు తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్ అసోసియేషన్ - 711) మరియు సంతోష్ కుమార్, మహేష్ మరియు దేవా రెడ్డి పాల్గొన్నారు.



## ప్రాథమిక పాఠశాలకు వాటర్ ప్లాంట్ బహుకరణ

మిర్యాలగూడ , అక్టోబర్ 17:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణం హనుమాన్ పేటమండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో హనుమాన్ పెట వాస్తవ్యులు పొదిలి వెంకటయ్య, రత్తమ్మ జ్ఞాపకార్థం కుమారులు కోడలు పొదిలి శ్రీనివాసరావు విశాలాక్షి, పొదిలి హరిబాబు వెంగమాంబ, పొదిలి నాగరాజు, అనిత రూ.30,000 విలువైన వాటర్ ప్లాంట్ ను విద్యార్థుల కొరకు అందించగా ప్లాంటును ప్రారంభించి ప్రభుత్వ పాఠశాల బలోపేతంకై దాతలు ముందుకు రావడం అభినందనీయమని మండల విద్యాధికారి లావూరి బాలు దాతలను సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలు, ఉపాధ్యాయులు నాగమణి, సాజిద్, సలీమా, భాగ్యలక్ష్మి పాఠశాల చైర్మన్ పాల్గొన్నారు.

# బీసీ బంద్ కు బీజేపీ సంపూర్ణ మద్దతు

### బిజెపి జిల్లా అధ్యక్షుడు లిడా.నాగం వర్షిత్ రెడ్డి



నల్గొండ జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి :

బీసీ సామాజిక న్యాయం కోసం చేపడుతున్న పోరాటానికి భారతీయ జనతా పార్టీ, పూర్తి మద్దతు ఇస్తోందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి తెలిపారు.. ఈనెల 18వ తేదీన బీసీ జేఏసీ పిలుపునిచ్చిన రాష్ట్ర బంద్ కార్యక్రమానికి బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ .రామచంద్ర రావు సంపూర్ణ మద్దతు ప్రకటించిన నేపథ్యంలో, జిల్లా వ్యాప్తంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు బంద్ విజయవంతం చేయడానికి చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఆర్. కృష్ణయ్య గారి నాయకత్వంలో బీసీ జేఏసీ చేపట్టిన ఈ ఉద్యమం, సామాజిక న్యాయానికి నిదర్శనం అని ఆయన అన్నారు. దేశంలో బీసీల హక్కుల కోసం బీజేపీ సుదీర్ఘకాలంగా పోరాడుతోందని, ప్రధాని నరేంద్ర మోదీ గారి నేతృత్వంలోని కేంద్ర మంత్రివర్గంలో 27 మంది బీసీ మంత్రులు ఉండటం దీనికి స్పష్టమైన ఉదాహరణగా ఆయన పేర్కొన్నారు. 1931 తర్వాత తొలిసారిగా కేంద్రం కులగణన చేపట్టినందుకు, ఇది బీసీల చారిత్రాత్మక విజయం అని అన్నారు.బీసీ జనాభా ఆధారంగా విధానాలు రూపొందించాలన్నదే బీజేపీ ఆలోచన అని, దీనిపై మోదీ, అమిత్ షా స్పష్టమైన దృక్కోణం బీసీ సమాజానికి మేలు చేస్తుందని చెప్పారు.కాంగ్రెస్ పార్టీ ఘోర వైఫల్యం:లికాంగ్రెస్ పార్టీ నిర్లక్ష్యం, రాజకీయ ద్రోహమే బీసీల అన్యాయానికి మూలకారణం అని ఆయన విమర్శించారు. హైకోర్టులో రిజర్వేషన్లపై విచారణ జరుగుతున్న సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల వాదనలు పట్టించుకోకపోవడం దారుణమని అన్నారు. "బీసీల రిజర్వేషన్లకు హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైంది. ఈ ద్రోహమే బీసీ సమాజాన్ని మోసం చేసింది" అని ఆయన తీవ్రంగా ఆక్షేపించారు. బీజేపీ మాత్రమే బీసీలకు న్యాయం చేయగల సామర్థ్యం ఉన్న పార్టీ. బీసీల సామాజిక, రాజకీయ, ఆర్థిక అభివృద్ధికి మేము పూర్తిగా కట్టుబడి ఉన్నాం" అని వర్షిత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు, కార్యకర్తలు, బీసీ సంఘాలు అందరూ బంద్‌ను శాంతియుతంగా విజయవంతం చేయాలని, బీసీల న్యాయ పోరాటానికి బలమైన మద్దతుగా నిలవాలని నాగం వర్షిత్ రెడ్డి కోరారు..

# నేటి బంద్ ను జయప్రదం చేయాలీ - బి సి జె ఎ సి నాయకులు..




శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రీజన్వేషన్ లు అమలు చేయాలని కోరుతూ శనివారం నాడు తలపెట్టిన రాష్ట్ర బంద్ ను జయప్రదం చేయాలని కోరుతూ శేరిలింగంపల్లి బిసి జెఏసి నేతలు డిమాండ్ చేశారు. శుక్రవారం రోజు చందానగర్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీల వాటా దక్కే వరకు పోరాడుతామని, అడ్డుకోవాలని చూస్తున్న వారి ఆటలు కొనసాగనివ్వమని హెచ్చరించారు. నేడు నిర్వహించే బంద్ లో బిసి లందరు స్వచ్ఛందంగా పాల్గొని తమ సత్తా చూపుదామని పిలుపునిచ్చారు.శేరిలింగంపల్లి తెలంగాణ జేఏసీ మాజీ చైర్మన్, కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, మాజీ కో చైర్మన్, మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా, తెలంగాణ బిసి కుల సంఘాల జేఏసీ కన్వీనర్ ఉప్పరి శేఖర్ సగర, జేఏసీ నాయకులు తుడి ప్రవీణ్, మాజీ కౌన్సిలర్ వీరేశం గౌడ్, బిసి ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు బేరి రామచందర్ యాదవ్, బిసి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్. కె సాయన్న ముదిరాజ్, జేఏసీ నాయకులు ఉప్పల ఏకాంత్ గౌడ్, సగర సంఘం రాష్ట్ర సలహాదారులు కెపి రామ్ సగర, గ్రేటర్ హైదరాబాద్ సగర సంఘం అధ్యక్షుడు మోడల రవి సగర, రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలుక శ్రీనివాస్ సగర, బిసి యువజన సంఘం అధ్యక్షుడు కుమార్ యాదవ్, గ్రేటర్ హైదరాబాద్ సగర యువజన సంఘం అధ్యక్షుడు సీతారామ్ సగర, జేఏసీ నాయకులు రవీందర్ గౌడ్, సగర సంఘం జగద్గిరిగుట్ట అధ్యక్షుడు రామక్రిష్ణ సగర, చెన్నం రాజు ముదిరాజ్, అడ్వకేట్ రమేష్ యాదవ్, నర్సింలు ముదిరాజ్, జితేందర్, రవీందర్ గౌడ్, నర్సింగ్ ముదిరాజ్, క్రిష్ణ పటేల్ , బండి రామక్రిష్ణ గౌడ్, శ%శీ%కరి ముదిరాజ్, తిరుమలేశ్, రమేష్, సంగమ్మ, విజయ లక్ష్మీ, అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# జనహిత మార్నింగ్ వాక్ తోమారనున్న పల్లెల రాత

### ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం::::ఎమ్మెల్యే బాలు నాయక్



దేవరకొండ అక్టోబర్ 17 వార్త మిర్రర్ :దేవరకొండ మండలంలోని జటావత్ తండా కొర్ర తండాలో జనహిత ఎమ్మెల్యే మార్నింగ్ విత్ పీపుల్ కార్యక్రమంలో భాగంగా వివిధ కాలనీలో ప్రజా ప్రతినిధులు,అన్ని శాఖల అధికారులతో కలసి పర్యటించి,గ్రామ ప్రజలకు నేరుగా కలిసి వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకొని అక్కడిక్కడే సంబంధిత అధికారులతో మాట్లాడి వారి సమస్యలు పరిష్కరించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ.....ప్రజా సమస్యలు తెలుసుకోవడం, తక్షణ పరిష్కారం చూపడమే లక్ష్యంగా జనహిత ఎమ్మెల్యే మార్నింగ్ వాక్ విత్ పీపుల్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు అందించడం, ప్రజాక్షేత్రంలోకి అధికారులను తీసుకువెళ్లడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు.పేద ప్రజలకు అండగా,ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు.ఇందిరమ్మ ఇండ్లతో పేద ఇంటి కల సహకారం అయింది అని హర్షం వ్యక్తం చేసిన లబ్ధిదారులు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా,మండల పార్టీ అధ్యక్షులు లోకాసాని శ్రీధర్ రెడ్డి , బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు,మాజీ ఎంపీటీసీ బిక్కు నాయక్, జీవన్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్,మాజీ సర్పంచ్ లక్ష్మణ్ నాయక్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాజు, మీడియా కో కోఆర్డినేటర్ బాలు, ఎంపిడిఓ డానియల్, తహశీల్దార్ మధుసూదన్ రెడ్డి,వివిధ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అదనపు కలెక్టర్ ఆకస్మిక తనకి.



కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, అక్టోబర్ 17. జగిత్యాల జిల్లా మేడిపల్లి మండల కేంద్రంలో గురువారం రోజున అదనపు కలెక్టర్ (లోకాస్ బాడీస్ )రాజా గౌడ్ తెలంగాణ సాంఘిక సంక్షేమ కళాశాల లో అకస్మితనికి చేశారు. ఈ సందర్భంగా రాజా గౌడ్ విద్యార్థులతో బోధన, వసతుల గురించి విచారించి తధానంతరం వంటగది, భోజనశాలను పరిశీలించాడు. అంతేకాకుండా మండల కేంద్రంలోని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను కూడా పరిశీలించాడు. ఈ కార్యక్రమంలోమండల పరిషత్ అభివృద్ధి అధికారి సుష్మ , మండల పంచాయతి అధికారి నీరజ, పంచాయతి కార్యదర్శి అజయ్, ఈ పంచాయతి ఆపరేటర్ జోగిన్ పెల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

### ఈనెల 18న రాష్ట్ర బందు విజయవంతం చేయాలని కోరుతూ జాతీయ బిసి సంక్షేమ సంఘం శేరిలింగంపల్లి అధ్యక్షుడు వల్లెపు మాధవరావు..



శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రీజన్వేషన్ లు అమలు చేయాలని కోరుతూ శనివారం నాడు తలపెట్టిన రాష్ట్ర బంద్ ను జయప్రదం చేయాలని కోరుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ అధ్యక్షుడు వల్లెపు మాధవరావు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీల వాటా దక్కే వరకు పోరాడు తామని, అడ్డుకోవాలని చూస్తున్న వారి ఆటలు కొనసాగనివ్వమని హెచ్చరించారు. నిర్వహించే బంద్ లో బిసి లందరు స్వచ్ఛందంగా పాల్గొని తమ సత్తా చూపుదామని పిలుపునిచ్చారు. బీసీ కుల సంఘాలు రాజకీయ పార్టీలు స్వచ్ఛందంగా పాల్గొని బందును విజయవంతం చేయాలి.మేమెంతో మాకంతా అని నినాదాలతో స్వచ్ఛందంగా బందులో పాల్గొనాలి.బీసీ బందుకు అన్ని వర్గాల వారు సహకరించి రవాణా ,విద్యా వ్యాపార సంస్థలు స్వచ్ఛందంగా బంధు నిర్వహించాలి..



### ఎల్బీనగర్ ప్రాంతానికి చెందిన మణెమ్మ కు వైద్య ఖర్చుల కోసం సీఎం సహాయనిధి నుండి లక్ష 50 ఎల్ఓసిని మంచిది యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివ చరణ్ రెడ్డి

ఎల్బీనగర్,17 అక్టోబర్:ఎల్బీనగర్ నియోజకవర్గం సాయినాథ్ కాలనీకి చెందిన దేప మణెమ్మ ఇటీవలే మోకాళ్ళ సమస్యతో బాధపడుతూ పంజాగుట్ట నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మనమ్మ కుటుంబ సభ్యులు వైద్య ఖర్చుల కోసం తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ని సంప్రదించారు.తెలంగాణ రాష్ట్ర ఐటి %౮% పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు చొరవతో మణెమ్మ చికిత్స కొరకు రూ (150.000/-) ఒక లక్ష యాభై వేయిల రూపాల ఎల్ వో సి చెక్కును వారి కుటుంబ సభ్యులకు తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి అందజేశారు.అనంతరం ప్రజల ఆరోగ్య పరిరక్షణకు సీఎం సహాయనిది దోహదపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎర్రమల రాంరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కొత్త కురుమ యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.



### ఎమ్మెల్యే గాంధీని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్, సభ్యులు

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : శేరిలింగంపల్లి నియోజక వర్గం హ్యాట్రిక్ ఎమ్మెల్యే పి ఎ సి చైర్మన్ అరెకపూడి గాంధీ పుట్టినరోజు సందర్భంగా ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి. ఎస్. ఆర్. కె. ప్రసాద్, సభ్యులు శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రియతమ నాయకులు ఎమ్మెల్యే గాంధీ ని వివేకానంద నగర్ లో గల వారి నివాసం లో మర్యాద పూర్వకంగా కలిసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో డి ఎస్ ఆర్ కె ప్రసాద్,దొప్పలపూడి వినోద్ చౌదరి, ఎం.ఆర్. కె చౌదరి, భాష, పెద్దబాబు,శ్రీకాంత్, సింహం, మూర్తి, రాజేష్, తులసి చౌదరి, సూదులుగుంట్ల ప్రసాద్, చిన్న, శేఖర్ నాయుడు తదితరులు కలవడం జరిగింది.పూల మొక్కను అందించి సంప్రదాయ శాలువాతో ఆయనకు సత్కరించడం జరిగింది. అలాగే ప్రజా నాయకులు ప్రజా సమస్యలను సత్వరం పరిష్కరించే పని మంతుడు గా పేరుగాంచిన ఎమ్మెల్యే అరికేపూడి గాంధీ నిండూ నూరేళ్ళు వర్ధిల్లాలి అని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.